నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

గురువారం 9 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 9, 2023 | MAHABUBABAD | పేజీలు : 12 PAGES




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రవిచంద్ర చిత్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## బీఆర్‌ఎస్‌తోనే రైతులకు లబ్ధి

- మున్నూరుకాపు కులస్తులను గుర్తించి అభివృద్ధి చేసింది కేసీఆరే..
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర
- అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కే ఓటెయ్యాలి
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- ఘనంగా మున్నూరుకాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

12



మరిపెడలో నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, చిత్రంలో మంత్రి సత్యవతి, ఎంపీ కవిత



మహబూబాబాద్‌లో నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, చిత్రంలో మంత్రి సత్యవతి

# జోరుగా నామినేషన్లు

- డోర్నకల్, మహబూబాబాద్ నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థులు రెడ్యానాయక్, శంకర్‌నాయక్ దాఖలు
- మంత్రి సత్యవతితో కలిసి రిటర్నింగ్ అధికారులకు పత్రాల అందజేత.. ఇప్పటి వరకు జిల్లాలో 11 నామినేషన్ల దాఖలు

2

మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ స్థానాలకు జోరుగా నామినేషన్లు దాఖలవుతున్నాయి. బుధవారం బీఆర్‌ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంత్రి సత్యవతి, ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డితో కలిసి మరిపెడలోని తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మంత్రి సత్యవతి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. కాగా, ఇప్పటి వరకు జిల్లాలో 11 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. - మహబూబాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)


ఇర్సులాపురంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్‌పర్సన్ బిందు

## ఐదేళ్లలో రూ.1,800 కోట్ల నిధులు

- సీఎం కేసీఆర్ సహకారం వల్లనే ఎన్నడూ లేనంత అభివృద్ధి
- బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో గిరిజన గ్రామాలకు కొత్తరూపు
- ప్రగతి కొనసాగాలంటే మరోమారు బీఆర్‌ఎస్ సర్కారు రావాలి
- బయ్యారం ప్రచారంలో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

9

## ప్రలోభాలకు లొంగొద్దు

ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు.. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఓటు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

10లో

### అధికార దాహంతో కాంగ్రెస్ అడ్డగోలు హామీలు

- రత్నాల కేసీఆర్ పాలన ఉండగా.. నత్త గుల్లలెందుకు?
- రెడ్యానాయక్ లోకల్,.. సమష్టిగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తాం..
- మంత్రి సత్యవతి రాథోడ్


బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్

12

# వారెంటీ లేని గ్యారెంటీలను నమ్మొద్దు

- ఆంజనేయుడు లేని ఊరు... కేసీఆర్ సంక్షేమం అందని ఇల్లు లేదు
- ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- 40ఏండ్లుగా అందుబాటులో ఉన్న.. ఆదరించండి
- డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

వారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ప్రజలు నమ్మొద్దని, అధికార దాహంతో ఉన్న ఆ పార్టీ నాయకులు అడ్డగోలు హామీలిస్తున్నారని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ నామినేషన్ అనంతరం ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ రత్నాల పాలన ఉండగా, నత్తగుల్లలు మనకెందుకని మంత్రి సత్యవతి ఫైర్ అయ్యారు. దోపిడీకి గురవుతున్న తెలంగాణ వనరులను కాపాడేందుకే కేసీఆర్ 14 ఏళ్ల పాటు ఉద్యమం చేసి, ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు 24 గంటల ఉచిత కరెంట్, పంట పెట్టుబడి కోసం రైతుబంధు, పుష్కలంగా సాగునీళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి లోకల్ అని, అందరం సమష్టిగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. 40 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నానని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

- మరిపెడ, నవంబర్ 8